Literacy for a Billion

Movie: Srimad Virata Parvam
Year: 1979

Song: Manasayana Mathipoyana
Lyricist: C Narayana Reddy

మనసాయెనా మతిపోయెనా
ఎవరికి
మనసాయెనా మతిపోయెనా
ఓ....ఓ..ఓ..ఓ..మదనా మదనా
మరి మరి ఉడికించ తగునా ఆ..
మనసాయెనా మతిపోయెనా
ఎప్పుడు మనసవుతుందో
అప్పుడు మతి పోతుంది
ఎప్పుడు మతి పోతుందోహో
అప్పుడే కథ మొదలవుతుంది
మనసాయెనా నాపై...ఆ...
ఆపై మతిపోయెనా

పగలేమో సూర్యుడుంటాడని
రేయైతే చంద్రుడొస్తాడని ఓహో
తోటైతే తుమ్మెదల రొదలుంటాయని
దిగులు పడే చెలి గుండె గుబులుగని
ఓ..ఓ.. మదనా మదనా
మరి మరి ఉడికించ తగునా ఆ..
సూర్యుడుంటే ఏం పైటచాటు కాదా ఆ..
చంద్రుడొస్తే ఏం పూలమాటు లేదా
ఝుమ్మని తుమ్మెదలంటే
రా రమ్మని అర్థం కాదా
ఝుం ఝుమ్మని తుమ్మెదలంటే
రా రమ్మని అర్థం కాదా
మదిరాక్షీ మనసుంటే మార్గమే లేదా

మనసాయెనా నాపై...ఆ...
ఆపై మతిపోయెనా
కన్నె వయసేమో కాకున్నా
శభాష్
అంకెకు పతులేమో ఐదుగురున్నా
అంతేనా
తీరనిదేదో ఆరడి పెడుతుంటే
తీరనిదేదో ఆరడి పెడుతుంటే
మరిగే కోరిక మారాము చేస్తుంటే
ఓ....ఓ..ఓ..ఓ..మదనా మదనా
మరి మరి ఉడికించ తగునా ఆ..
దోర పండిన వయసుకే
రుచులు మెండు కాదా
అంకె పెరిగిన కొద్ది
అనుభవం అధికం కాదా
మరిగే కోరిక ఉంటే
మరి మరి మధురం కాదా
మరిగే కోరిక ఉంటే
మరి మరి మధురం కాదా
గుండె గుట్టు ముడి ప్పందే
గూటికి పోనిస్తానా అవునా అంతేనా
మనసాయెనా నాపై...ఆ...
ఆపై మతిపోయెనా
ఓ....ఓ..ఓ..ఓ..మదనా మదనా
మరి మరి ఉడికించ తగునా ఆ..
మనసాయెనా మతిపోయెనా

Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.

PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.